Volume 12, Issue 11(1), November 2023

# International Journal of Multidisciplinary Educational Research

Editor in Chief
**Dr.K.Victor Babu**

Special Issue of Conference
**Volume 12, Issue 11(1), November 2023**

**Published by**
Sucharitha Publications
48-12-3/7, Flat No: 302, Alekya Residency
Srinagar, Visakhapatnam – 530 016
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

## విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | **తెలుగు సాహిత్యం ఎంతో గొప్పది** | – శ్రీ సి.వి. రాజగోపాల రెడ్డి | 08 |
| 2. | **ప్రాచీన సాహిత్య ప్రక్రియలు – ప్రారంభం – ప్రేరణ** | – డా. పి.సి. వెంకటేశ్వర్లు | 09 |
| 3. | **సమకాలీన సమాజాన్ని ప్రతిబింబించేదే సాహిత్యం** | – ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి | 13 |
| 4. | **సదస్సు సంచాలకునిగా నా మాట** | – డా. పల్లా కృష్ణ | 20 |
| 5. | **సంచాలకుల మాట** | – డా. ఎం. లక్ష్మయ్య | 22 |

| | | | |
|---|---|---|---|
| 1. | **తెలుగు సాహిత్యంలో విప్లవోద్యమ నవలలు** | – డా. కె. చెన్నకేశవరెడ్డి | 24 |
| 2. | **'ఆణిముత్యాలు' కథా సంపుటిలో వస్తు పరిశీలన** | – డా. కుమ్మెత లక్ష్మీనారాయణ రెడ్డి | 28 |
| 3. | **వస్తు శిల్పాలు** | – డా. యస్.సి. సంజీవరెడ్డి | 32 |
| 4. | **పాండురంగ మాహాత్మ్యం – భక్తితత్త్వం** | – డా. ఎం. లక్ష్మయ్య, **డా.పల్లా కృష్ణ** | 34 |
| 5. | **"తెలుగు సాహితీ ప్రక్రియలలో కందుకూరి వీరేశలింగం ప్రయోగాలు : ఒక పరిశీలన"** | – డా. డి. సహదేవుడు | 37 |
| 6. | **ఆశారాజు వచన కవిత్వం – అనుశీలన** | – డా. వి. పవన్ కుమార్ రెడ్డి | 41 |
| 7. | **భాగవతం పోతన కవితా ప్రక్రియ** | – ఆరె. రాజు | 46 |
| 8. | **స్వేచ్ఛ – నవల – అరుణ పాత్ర** | – బి. శివమ్మ | 51 |
| 9. | **పాల్కురికి సోమనాథుడు / శైవభక్తితత్త్వం** | – అన్నపూర్ణ బత్తుల | 53 |
| 10. | **తెలుగు సాహిత్యం – స్త్రీవాదం** | – డా. బి. భవాని | 59 |
| 11. | **భాగవతం – గురు శిష్యుల సంబంధం** | – బి. ఈర నారప్ప | 61 |
| 12. | **ధిక్కార స్వరం 'దిగంబర కవిత్వం'** | – డా. భమిడిపాటి గౌరీ శంకర్ | 64 |
| 13. | **మంత్రాల రామన్న మొండితనం నవల – విశ్లేషణ** | – డా. బి. రాజశేఖర్ | 68 |
| 14. | **సిరివెన్నెల సీతారామశాస్త్రి – స్ఫూర్తిదాయక గీతాలు** | – బండారు రవి | 72 |
| 15. | **దిలావర్ కథలు – గిరిజన జీవితం** | – బానోతు స్వామి | 75 |
| 16. | **విజయనగర పాలకుల కాలంలో సాహిత్యం – పరిశీలన** | – సి. అయ్యవారప్ప | 81 |
| 17. | **రాయలసీమ వ్యావసాయిక జీవితం – 'ఋతుపవనాలు' నవలాంశం** | – చిట్టి రవీంద్ర | 85 |

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

# పాండురంగ మాహాత్మ్యం-భక్తితత్వం

**డా. ఎం. లక్ష్మయ్య,** తెలుగు ఉపన్యాసకులు, **డా. పల్లా కృష్ణ,** తెలుగు ఉపన్యాసకులు,
సి.ఎస్.ఎస్.ఆర్ & ఎస్.ఆర్.ఆర్.ఎం. డిగ్రీ & పి.జీ కళాశాల,
కమలాపురం, కడప జిల్లా.

**పరిచయం:–** వికటకవి, కుమారభారతి బిరుదాంకితుడైన తెనాలి రామకృష్ణుడి స్వస్థలం తెనాలి. ఆయన ఇంటి పేరు గార్లపాటి. అతని శివగురువు పాలగుమ్మి ఏలేశ్వరుడు, వైష్ణవ గురువు భట్టారు చిక్కాచార్యులు. శ్రీకృష్ణదేవరాయల దగ్గర అష్టదిగ్గజాలలో ఒకడిగా ప్రసిద్ధి పొందాడు. అతని గురించి చాలా హాస్య కథలు తెలుగు, కన్నడ రాష్ట్రాలలో ప్రచారంలో ఉన్నాయి. రామకృష్ణుని కవిత్వంలో చక్కని జాతీయాలు, లోకోక్తులు ఎన్నో ఉన్నాయి. శ్రీనాథుని తర్వాత చాటు పద్యాలకు ప్రసిద్ధి చెందిన కవి. తెనాలి రామకృష్ణుడు ఉద్భటారాధ్య చరిత్ర ను శైవుడుగా ఉన్నప్పుడు రాశాడు. వైష్ణవునిగా మారిన తర్వాత పాండురంగ మాహాత్మ్యంను రాశాడు. పాండురంగ మాహాత్మ్యం కృష్ణస్తుతి తో ప్రారంభమవుతుంది. ఇది స్థల, దైవ, తీర్థ మాహాత్మ్యాలు మూడింటిలోను గొప్ప ప్రభావం కల్గిన ప్రౌఢ ప్రబంధమని పండితుల భావన. పై మూడింటితో అలరారే పందరి నాథుని ప్రాశస్త్యాన్ని గురించి తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

భారత దేశంలో నైమిశారణ్యం ప్రసిద్ధి పొందిన పవిత్ర స్థలం. అందులో గొప్ప ఋషులు నివసించేవారు. ఆ ఋషులలో శౌనకాదులు బాగా పేరు పొందారు. వారు ఒక రోజు సూత మహామునిని దర్శించాడు. సూతుడు వ్యాసుని శిష్యుడు. పురాణాలని వివరించడంలో అతను గొప్ప దిట్ట అని చెప్పవచ్చు.అతనిని శౌనకాదిమునులు ఓ మహాత్మా! క్షేత్రం , తీర్థం, దైవం ఈ మూడింటికి సరైన ప్రాధాన్యం గల పుణ్యస్థలం ఏది? అలాంటి స్థలాన్ని గురించి మాకు తెలియజేయమని కోరుతారు. అందుకు సూతుడు ఇదే ప్రశ్నని పూర్వం అగస్త్యుడు కుమారస్వామిని, కుమారస్వామి శివున్ని ప్రశ్నించారని చెబుతాడు. శివుడే దానికి సమాదానం చెప్పాడు. దాని గురించి సవివరంగా మీకు చెప్తాను వినమంటాడు.

కాశీ గొప్ప పుణ్యక్షేత్రం. పవిత్రమైన గంగానదీ తీరం దగ్గర ఉన్న ఆ క్షేత్రంలో విశ్వేశ్వరుడు అన్నపూర్ణదేవి భక్తుల కోర్కెలను తీరుస్తుంటారు. అక్కడ మరణించిన వారి చెవుల్లో ఆ పరమ శివుడే స్వయంగా తారక మంత్రాన్ని ఉపదేశించి ముక్తిని ప్రసాదిస్తాడని భక్తులు భావిస్తారు. అగస్త్యుడు లోపాముద్రతో కలిసి కాశీలో గంగానదీ తీరాన ఆశ్రమాన్ని నిర్మించుకుని నివసించేవాడు. అతడు గొప్ప తపస్సంపన్నుడు. అగస్త్యుడు ఒకసారి సముద్రంలో నీటినంతా పుక్కిట పట్టి తాగేసిన ఘనుడు. వాతాపి, ఇల్వలుడు అనే రాక్షసులు ప్రజలను హింసిస్తుంటే వాతాపిని మింగి జీర్ణం చేసుకున్న లోకహితుడు అగస్త్యుడు. లోపాముద్ర మహా పతివ్రత.

ఒకప్పుడు మేరు పర్వంతో వింధ్య పర్వతం పోటీపడి " నీకంటే ఎత్తుకు నేను పెరుగుతాను చూడు అంటూ ఆకాశం ఎత్తుకి పెరిగిపోయింది". దాంతో సుర్యచంద్రుల చలనం ఆగిపోయింది. వెలుతురు లేక భూలోకవాసులు అనేక ఇబ్బందులు పడుతారు. వారి బాధలను తీర్చడానికి దేవతలు అగస్త్యుని దగ్గరకు వచ్చి వింధ్య పర్వతం గర్వం అణచి ప్రజలను రక్షించమని చెబుతారు. అగస్త్యుడు కాశీని, విశ్వేశ్వరున్ని విడిచి వెళ్ళడానికి ఇష్టంలేకపోయినా లోకహితం కోసం తన గుండె రాయిచేసుకుని లోపాముద్రతో కలిసి దక్షిణ దిక్కుకు బయలుదేరాడు. వింధ్య పర్వతం అగస్త్యున్ని చూసి భయపడి, బాగా అణగిపోయి ఆ మునికి దారి ఇస్తుంది. వింధ్య పర్వతంతో నేను తిరిగివచ్చే వరకూ నీవు ఇలాగే అణగి ఉండాలని అగస్త్యుడు చెబుతాడు. అప్పుడు సూర్య చంద్రుల చలనానికి అడ్డు తొలగించి, ప్రజల కష్టాలను తీర్చిన అగస్త్యుడికి మళ్ళీ వెనుదిరిగి కాశీకి వెళ్ళే యోగం మాత్రం లేకపోయింది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

అగస్త్యుడు లోపాముద్రతో పంపానదికి చేరాడు. సుకుమారి అయిన లోపాముద్ర చాలా దూరం భర్తతో నడిచి అలసిపోయింది. ఆమెకు ఆహ్లాదాన్ని కలిగించడం కోసం అక్కడే ఎదురుగా ఉన్న మాల్యవంత పర్వతంలోని సుందరమైన దృశ్యాలను గురించి తెలియజేస్తాడు. వాటిని చూసి ఆమె ఆనందిస్తుంది. ఆమెతో పాటు అగస్త్యుడు కూడా ఆ రమణీయ ప్రకృతిని చూసిన సంతోషంలో తాము కాశీని వదిలి వచ్చామన్న బాధను కొంత మరచిపోగలిగాడని చెప్పవచ్చు. తర్వాత అగస్త్యుడు భార్య, శిష్యులతో కలసి తుంగభద్రానదిలో స్నానం చేసి కుమార స్వామి కొలువై ఉన్న “ స్వామి మల” అనే పుణ్యక్షేత్రాన్ని దర్శించాడు. స్వామి నీవు తారకాసురుని వధించి, లోకులను కాపాడి, దేవతలతో కూడిన సైన్యానికి సర్వాధికారివి అని స్తుతిస్తాడు. తర్వాత క్షేత్రం, తీర్థం, దైవాలకు ప్రసిద్ది పొందిన పుణ్యస్థలం ఏదని కుమారస్వామిని అడుగుతాడు. అగస్త్యుడి ప్రశ్నవిన్న కుమారస్వామి కొంత సేపు ఆలోచించి ఓ మహర్షి నీ ప్రశ్నకు సమాధానం నాకు కూడా తెలియదు. దానికి జవాబు మా తండ్రి పరమశివుడే చెప్పగలడు. కాబట్టి మనమంతా కైలాసానికి వెళ్ళి మా తండ్రిని జవాబు అడుగుదామన్నాడు. అగస్త్యాదులతో కుమారస్వామి కైలాసానికి పయనం అయ్యాడు. అల్లంత దూరాన వారికి కైలాసం కనిపించింది. ఆ సమయంలో శివ పార్వతులు ఉద్యానవనంలో విహరిస్తున్నారు. పార్వతీ దేవి భర్తతో నాథా? మీరు సర్వజ్ఞులు ఏ చోట తీర్థము, క్షేత్రము, దైవము సమప్రాధాన్యం కలిగి ఉండటం జరిగింది? ఆ పుణ్యస్థలాన్ని గురించి నాకు మీ నోట వినాలని ఉంది అని అంటూండగానే సేవకులు ఆ ఆది దంపతులకి కుమార స్వామి రాకని తెలిపారు. వారి అనుమతితో అగస్త్యాదులని లోపలికి ఆహ్వానించారు. అందరూ శివ పార్వతులకి నమస్కరించి వారు చూపిన ఉచితాసనాలని అలంకరించారు. తర్వాత కుమార స్వామి తండ్రికి అగస్త్యుడి ప్రశ్నని తెలియజేస్తాడు. అందుకు శివుడు నవ్వి ఇప్పుడే ఈ ప్రశ్నను మీ తల్లి అడిగింది. సమాధానం ఇచ్చే లోపల నువ్వు వీరితోపాటు వచ్చావు. జవాబు చెబుతాను శ్రద్ధగా వినమంటాడు. మనస్సులో విష్ణువును ధ్యానించి ఈ విధంగా చెప్పడం ప్రారంభించాడు.

‘ఘర్మ వీరా నది భైమీ నదిలో కలిసిన చోట దక్షిణ తీరాన ఉన్న తీర్థ క్షేత్రాలను’ పౌండరీకములు అని అంటారు. అక్కడ శ్రీమహా విష్ణువు “పాండురంగడు” అనే పేరుతో ప్రసిద్ది పొందాడు. అదే మీరు అడిగిన ఉత్తమ స్థలం. ద్వాపరయుగంలో అక్కడ పుండరీకుడు అనే ముని ఘోరమైన తపస్సు చేయగా శ్రీకృష్ణుడు అతనికి ప్రత్యక్షమై భక్తా! నీకోరిక ఏమిటో చెప్పమంటాడు. అందుకు ఆ ముని ఓ దేవా ! నీవు నీ సుందర రూపంతో ఇక్కడే సదా ఉండాలి నీవు వెలసిన ఈ స్థలంలో ఉండే తీర్థక్షేత్రాలు నా పేరుతో ప్రసిద్ది పొందాలని వరం కోరుతాడు. శ్రీకృష్ణుడు ఆ ముని కోరినట్లే ఆ క్షేత్రంలో వెలిశాడు. అదే పౌండరీక క్షేత్రము నేడు పండరిపురంగా ప్రసిద్ది చెందింది. ఈ పవిత్రక్షేత్రానికి నాలుగు లో వాకిళ్ళు ఉన్నాయి. తూర్పు వాకిట సరస్వతి, పడమటి వాకిట భువనేశ్వరీదేవి, దక్షిణ దిక్కున నారదుడు, ఉత్తర దిశన దుర్గాదేవి కొలువై ఉన్నారు. ఈ క్షేత్రం లోకపావనమైనది అని చెప్పగా కుమార స్వామి తండ్రీ ! పుండరీకుని గురించి మరింత వివరంగా తెలుసుకోవాలని ఉంది. అతని గురించి శ్రీకృష్ణుడు అతనికి దర్శనం ఇచ్చిన విధానాన్ని విశదంగా చెప్పమని ప్రార్థిస్తున్నాను. అని అడిగాడు. శివుడు ఆ వివరాలని ఇలా చెప్పసాగాడు.

పుండరీకుడు సామాన్యుడు కాడు. వివేకవంతుడు, సద్గుణ నిధి. తాను దరిద్రంలో ఉన్నా ఇతరుల సంపదని చూసి ఈర్ష్య పడని ఉత్తముడు. ఆకలిగొన్న వారికి అన్నం పెట్టి ఆదరించే ఉదారగుణ సంపన్నుడు. సదా విష్ణు ధ్యానంతో తన్మయత్వం పొందుతూ పరిమితంగా మాట్లాడే స్వభావంగలవాడు. తల్లి దండ్రుల పట్ల అపరిమితమైన భక్తి కలిగి, వారికి సమయానికి భోజనాదులను సమకూర్చి సంతృప్తి పరచే సత్పుత్రుడు. అతని భార్య అత్తమామల సేవలో సదానిమగ్నమై ఉండేది. అతడు తన భార్యతో కలసి విష్ణు పూజ చేసేవాడు. ఆవిధంగా ప్రతినిత్యం దేవతార్చన చేసిన తర్వాత హరి ప్రసాదమైన భోజనాన్ని ముందు తన తల్లి దండ్రులకి పెట్టిన తర్వాత తాను, తన భార్యా తినేవారు. తల్లిదండ్రులు వృద్ధాప్యంలో మరణించగా పుండరీకుడు గయలో పిండ ప్రదానం చేసి, వారు పుణ్యలోకాలు పొందేటట్లు చేశాడని భావించవచ్చు. కాలక్రమంలో అతను తన ధర్మపత్ని వల్ల సంతానం పొంది పితృదేవతల ఋణం తీర్చుకున్నాడు. అతని కుమారులు వినయ సంపన్నులు. తర్వాత అతడు సంసార వ్యామోహం వదిలి అడవులకెళ్లి తపోదీక్షలో నిమగ్నుడౌతాడు. తనను గూర్చి ఘోరతపస్సు చేస్తున్న పుండరీకుణ్ణి చూసి శ్రీకృష్ణుడు ఆనందించాడు. బాలకృష్ణుని రూపంతో ఆముని కళ్ళముందు ప్రత్యక్షమౌతాడు. పుండరీకుడు దేవదేవుని ఆ దివ్యరూపాన్ని చూసి పరవసించిపోతాడు.

Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

శ్రీకృష్ణుడు అతనితో ఓ విప్రవర్యా నీ మాతా పితరులభక్తికీ నన్ను గురించి చేసిన తపస్సుకీ మెచ్చుకుంటున్నాను. నీకు ఏ వరం కావలో కోరుకో! ప్రసాదిస్తానంటాడు. పుండరీకుడు శ్రీకృష్ణుని పాదాలకి నమస్కరించి ఓ దేవా! నాకు వేరే ఏ కోరికలు లేవు! అయినా నీవు నన్ను దయతలచి వరం ప్రసాదించదలచుకుంటే "నీవు ఈ జగన్మోహన రూపంతో ఈ స్థలంలో నివసించు! ఏ క్షేత్రాలకీ, తీర్థానికి లేని ఘనత ఈ క్షేత్రానికి వచ్చి నాపేరు చిరస్థాయిగా నిలిచిపోవాలి" అని శ్రీకృష్ణుని ప్రార్థిస్తాడు. భక్తవత్సలుడైన శ్రీకృష్ణుడు అతని కోర్కెను మన్నించి ఆ పవిత్ర స్థలంలో వెలిశాడు. అదే పుండరీక క్షేత్రం. ఆ క్షేత్రపు నాలుగు ప్రధాన ద్వారాలు బ్రహ్మ నాలుగు మొహాల్లా విలసిల్లుతూ ఉంటాయి. స్వామి సేవకి విచ్చేసే మునులు, సిద్ధులు సాధువులతో ఎప్పుడూ ఈ క్షేత్రం అలరారుతూ ఉంటుంది. క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు కొలువైన ఈ పవిత్ర స్థలంలో పాండురంగడు భక్తుల పాలిట కల్పవృక్షమౌతున్నాడని చెప్పవచ్చు.

పాండురంగ క్షేత్రంలో చేసే పూజ ఇతర క్షేత్రాలలో చేసే పూజకి వెయ్యి రెట్లు అధిక ఫలితాన్ని ఇస్తుంది. ఈ క్షేత్రంలో ఒక రోటు గడిపినా చాలు మోక్షం సిద్ధిస్తుందని కొందరి మునుల భావన. ఈ క్షేత్రంలో ఎవరైతే చలికాలంలో నిర్భాగ్యులకు కప్పుకోవడానకి దుప్పట్లని కాని, కంబళ్ళు గాని దానం చేస్తారో వాళ్లు నేరుగా స్వర్గానికి వెళ్తారు. క్షేత్ర పాలకుడైన భైరవుని ముప్పై రెండు బీజాక్షరాల మంత్రాన్ని జపిస్తే సకల శుభాలు కలుగుతాయి. తూర్పు వైపు ఉన్న చదువుల సరస్వతిని పది బీజాక్షరాలు గల మంత్రంతో జపం చేస్తే ఆ వాగ్దేవి ఆనందించి ఇష్టవాంఛలు తీరుస్తుంది. దక్షిణ దిక్కున ఉన్న నారద మహర్షిని ఆరు బీజాక్షరాల మంత్రంతో సేవించి తరించవచ్చు. ఈ క్షేత్రాంలో సింహం వీపున స్వామి శ్రీచరణాలు ఉన్నాయి. వాటిని సేవించుట శుభప్రదం. పడమటి వాకిట కొలువై ఉన్న భువనేశ్వరీదేవి హ్రీంకార మంత్ర స్వరూపిణి, ఉత్తర ద్వారాన నివసించే దుర్గాదేవి పది బీజాక్షరాలు గల మంత్ర పఠనం చేత తృప్తి పొందే దయా స్వరూపిణి. పాండురంగడు ఆ రాక్షసుని వధిస్తాడు. ఏ దివ్య స్థలాన పాండురంగని జోలె సంచి పడిందో ఆ స్థలంలో అతడు క్షేత్రాత్మ, తీర్థాత్మ, ముర్త్యాత్మ అనే మూడు రూపాలుగా విలసిలుతుంటాడు. పాండు రంగడు కొలువై ఉన్న ఈ స్థలానికి పడమటి దిక్కున 'పద్మతీర్థం' అనే తీర్థం ఉంది. ఇక్కడే రావిచెట్ల రూపంలో నరనారాయణులు ఉంటారని భక్తులు భావిస్తారు. పాండురంగని ఆలయానికి ఈశాన్యం దిక్కున కుండల తీర్థం ఉంది. ఇక్కడ రావి చెట్టు రూపాన నరసింహ స్వామి ఉన్నారు. నరసింహ స్వామికి దగ్గరలో ముక్తకేశినీ క్షేత్రం ఉంది. పూర్వం ఒక గోపిక శ్రీకృష్ణుని గురించి కఠోర తపస్సు చేయగా అతడు ఆమెకు ప్రత్యక్షమౌతాడు. శ్రీకృష్ణుని దర్శించిన తత్తరపాటుతో ఆమె జుట్టు ముడి విడిపోతుంది. ఆమె శ్రీకృష్ణుని పాదాలను గట్టిగా పట్టుకుని అక్కడే నివసించమని కోరినందున శ్రీకృష్ణుడు ఆమె కోర్కెతీరుస్తూ ఆ ముక్తకేశినీ క్షేత్రాన వెలిశాడు. ముక్తకేశినికి సమీపంలో భైమీ నది పొంగి పొర్లుతూ తన క్షేత్రాన్ని ముంచెత్తబోగా పాండురంగడు ఆ నదిని తన పాదాలపై నుంచి ప్రవహించమని ఆజ్ఞాపిస్తాడు. భైమీనది భగవదాజ్ఞని అనుసరించి ఆ స్వామి పాదాలు కడుగుతూ భైమీ తీర్థంగా ప్రసిద్ధిపొందింది. నరసింహ స్వామి అక్కడ ముప్పై రెండు చేతులతో ఉన్నాడు. అక్కడే అగస్త్య, గుణాపత్యాలనే తీర్థాలు ఉన్నాయి. విష్ణువు సంగముడు అనే రాక్షసుడిని చంపిన చోట ఆ రాక్షసుడి పేరిట సంగమ తీర్థం ఏర్పడింది.

**ముగింపు :** పరమ శివుడు ఇలా మునులకు కుమార స్వామికి, పార్వతికి పౌండరీక క్షేత్రాన్ని గురించి వివరిస్తాడు. తర్వాత శౌనకుడు తదితరులకు సూతుడు చెబుతాడు. ఆ మునులు సూతున్ని మహాత్మా! విష్ణువు యదుకులాన ఎందుకు పుట్టాడు. రాధ ఎవరు ? రాధాకృష్ణుల ప్రేమ ఎటువంటిది? శివుని దేహం నుంచి భైమీ నది ఎలా పుట్టింది ఈ వివరాలు మాకు చెప్పాలని విన్నవిస్తారు. అప్పుడు సూతుడు సరేనని ఆ వివరాలను కూడా తెలియజేస్తాడు.

**ఆధార గ్రంథాలు**

1. పాండురంగ మాహాత్మ్యం – తెనాలి రామకృష్ణ కవి
2. పాండురంగ మాహాత్మ్యం (వ్యాఖ్యానం) – డా. దేవగుప్తపు సూర్యగణపతిరావు